


**SHARP Executive Director received In the state level Best PFA award from the Rural Development Principal Secretary Reddy subramanyam garu to participate the special commissioner Dr.C.Suvarna, NABARD CGM K.R,Nayar garu and others.**



ఇండో జర్మన్ వాటర్‌షెడ్ అభివృద్ధి కార్యక్రమం
ఆంధ్రప్రదేశ్

ఉత్తమ పి.ఎఫ్.ఎ.

NABARD

IGWDP

జాతీయ వ్యవసాయ మరియు గ్రామీణాభివృద్ధి బ్యాంకు
ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్.

ప్రశంసా పత్రము

ఐ.జి.డబ్ల్యు.డి.పి., ఆంధ్రప్రదేశ్ వాటర్‌షెడ్ పథకం అమలులో ప్రజల భాగస్వామ్యముతో భూమి మరియు నీటి వనరుల సంరక్షణతోపాటు సమగ్ర వ్యవసాయాభివృద్ధికి అందించిన విశిష్ట సేవలకు గుర్తింపుగా 2011-12 సంవత్సరానికి గాను షార్ప్ సంస్థను ఉత్తమ ప్రాజెక్ట్ ఫెసిలిటేటింగ్ ఏజెన్సీ గా ఎంపిక చేయడమైనది.

తేది: 21 ఫిబ్రవరి, 2013

(కె.ఆర్. నాయర్)
చీఫ్ జనరల్ మేనేజర్




**SHARP Executive Director K. Narasimha chary speaking in PFA Award function**



గ్రామీణ ప్రజల ఆరోగ్య, వ్యవసాయిక సంస్థ (షార్ప్) తేది: 23-02-13

## షార్ప్ సంస్థకు ఉత్తమ అవార్డు



అవార్డు అందుకుంటున్న దృశ్యం

మోత్కూరు: ఇండో-జర్మన్ నాబార్డు వాటర్‌షెడ్ అభివృద్ధి కార్యక్రమం కింద నాలుగు సంవత్సరాలుగా వివిధ గ్రామాల్లో వాటర్‌షెడ్ పనులు చేస్తున్న షార్ప్ సంస్థకు 2011-12 సంవత్సరానికి గ్రామీణాభివృద్ధిశాఖ ప్రధానకార్యదర్శి రెడ్డి సుబ్రమణ్యం, స్పెషల్ కమిషనర్ సి.సువర్ణ, నాబార్డు చీఫ్ జనరల్ మేనేజర్ కెఆర్.నాయర్ గురువారం హైదరాబాద్‌లో ఉత్తమ అవార్డు అందజేశారని ఆ సంస్థ డైరెక్టర్ కెఎన్.చారి తెలిపారు. శుక్రవారం ఆయన ఇక్కడ విలేకరులతో మాట్లాడారు. నల్లగొండ జిల్లా గుండాల మండలంలో, కరీంనగర్ జిల్లా కాటారం మండలం దేవరాంపల్లి, దన్వాడ, బయ్యారం గ్రామాల్లో వాటర్‌షెడ్ పనులను సమర్థంగా నిర్వహించినందుకు ఈ అవార్డు లభించిందన్నారు. దేవరాంపల్లి, బయ్యారం వాటర్‌షెడ్ కమిటీలకు కూడా ప్రోత్సాహక బహుమతులు అందజేశారన్నారు. కార్యక్రమంలో ఆర్‌బీఐ రీజినల్ మేనేజర్ ఆర్‌కె.దాస్, దక్కన్ గ్రామీణ బ్యాంక్ చైర్మన్ బిఆర్‌జి.ఉపాధ్యాయ, నాబార్డు డీజీఎం హెచ్ఎస్ఆర్.రావు, ఏజీఎం రవిబాబు, షార్ప్ సంస్థ ప్రతినిధులు ఎ.ప్రతాపరెడ్డి, నర్సింహ, అశోక్ పాల్గొన్నారు.

ఆంధ్ర జ్యోతి



అవార్డును అందుకుంటున్న నర్సింహ్మాచారి

## ఉత్తమ సంస్థగా 'షార్ప్'

గుండాల, ఫిబ్రవరి 22(టీ మీడియా) : ఇండో జర్మన్ నాబార్డు వాటర్‌షెడ్ అభివృద్ధి కార్యక్రమాలలో 2011-12 సంవత్సరానికి గాను షార్ప్ స్వచ్ఛంద సంస్థ ఎంపికైందని సంస్థ నిర్వాహకుడు పి.నర్సింహాచారి తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ సహజ వనరుల అభివృద్ధి, గ్రామీణ ప్రజలకు ఉపాధి కల్పన, పేదరికం నిర్మూలనకు కృషి చేసినందుకుగాను సంస్థకు పురస్కారం లభించిందని తెలిపారు. గ్రామీణ శాఖ ప్రిన్సిపాల్ కార్యదర్శి డి.సుబ్రహ్మణ్యం, కమిషనర్ సువర్ణ, నాబార్డు చీఫ్ జనరల్ మేనేజర్ నాయర్ చేతుల మీదుగా పురస్కారం అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది ప్రతాపరెడ్డి, నర్సింహ, అశోక్, వెంకట్‌రెడ్డి, రాజేష్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ

## షార్ప్ స్వచ్ఛంద సంస్థకు ఉత్తమ అవార్డు



మోత్కూరు, న్యూస్‌లైన్ : సహజ వనరుల పరిరక్షణ, గ్రామీణ ప్రజలకు ఉపాధి కల్పించడం, సమగ్ర వ్యవసాయ అభివృద్ధికి చేసిన కృషికి గుర్తింపుగా 2011-12 సంవత్సరానికిగాను నాబార్డు స్థానిక షార్ప్ సంస్థను ఉత్తమ అవార్డుకు ఎంపిక చేసింది. శుక్రవారం హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో గ్రామీణాభివృద్ధిశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ రెడ్డి సుబ్రమణ్యం, స్పెషల్ కమిషనర్ సువర్ణ, నాబార్డు చీఫ్ జనరల్ మేనేజర్ కేఆర్ నాయక్ చేతుల మీదుగా ఆసంస్థ డైరెక్టర్ నర్సింహాచారి అవార్డు అందుకున్నారు.

సాక్షి

## షార్ప్ సంస్థకు ఉత్తమ అవార్డు ప్రధానం

గుండాల, పిబ్రవరి 22 ప్రభాతవార్త:

సహజ వనరుల పరిరక్షణ,గ్రామీణ ప్రజలకు ఉపాధి అవకాశాలను కల్పిం చడం, పేదరికం నిర్మూలన అనే అంశాలను లక్ష్యంగా చేసుకోని గ్రామీణ ప్రాంతాల్లో చేపట్టిన అబివృద్ధి పనులు సత్ఫలితాల సాధించడంతో శుక్రవారం రాష్ట్ర స్థాయిలో ఉత్తమ సంస్థగా షార్ప్ సంస్థకు ఉత్తమ అవార్డును అవార్డును ప్రదానచేశారు. ఈ అవార్డును గ్రామీణాబివృద్ధి శాఖ ప్రిన్స్‌పాల్ సెక్రటరీ రెడ్డి సుబ్రమణ్యం,స్పెషల్ కమీనర్ సి.సువర్ణ, నాబార్డు చీఫ్ జనరల్‌మేనేజర్ కెఆర్.నాయర్‌ల చేతుల మీదిగా షార్ప్‌సంస్థ పిఐఎ కెఎస్ చారి అందుకున్నారు.షార్ప్ సంస్థ నల్లగొండజిల్లాతోపాటు దేవరాంపల్లి, బయ్యారంలో నాబార్డు సారథ్యంలో జరుగుతున్న వాటర్‌షెడ్ కార్యక్రమాలను ఈ సందర్భంగా ప్రశంసించారు.

ఈ కార్యక్రమంలో ఆర్‌బిఐ రీజినల్ మేనేజర్ ఆర్‌కె దాసు, దక్కన్ గ్రామీణ బ్యాంకు చైర్మన్ బిఆర్‌జి ఉపాధ్యాయ, నాబార్డు డిజియం హెచ్ఎస్ఆర్ రావు, ఎజియం రవిబాబు, వాసన్ సంస్థ ప్రతినిధులు,షార్ప్ సంస్థ నిర్వహకులు పి.నర్సింహ్మాచారి, అర్ధ ప్రతాఫ్‌రెడ్డి, నర్సింహ్మా, యాదగిరి, అశోక్, వెంకటస్వామి, రాజేష్, చైర్మన్లు బి.రాజయ్యు, ఐ.లింగయ్య, నవీన్‌రావు, శంకర్, సురేష్, రాజబాపు తదితరులు పాల్గోన్నారు.

వార్త

## ఉత్తమ సంస్థగా షార్ప్‌కు నాబార్డ్ అవార్డు

మోత్కూరు,న్యూస్‌టుడే:సహజ వనరుల పరిరక్షణ, గ్రామీణ ప్రజలకు ఉపాధి అవకాశాలను కల్పించడం, పేదరిక నిర్మూలన తదితర లక్ష్యాలతో పని చేస్తున్న మోత్కూరులోని షార్ప్ స్వచ్ఛంద సేవా సంస్థకు నాబార్డ్ ఉత్తమ సంస్థగా అవార్డును ప్రదానం చేసింది. గురువారం సాయంత్రం హైదరాబాద్‌లోని నాబార్డ్ కార్యాలయంలో గ్రామీణాభివృద్ధిశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ రెడ్డి సుబ్రహ్మణ్యం, స్పెషల్ కమిషనర్ సి.సువర్ణ, నాబార్డ్ చీఫ్ జనరల్ మేనేజర్ కేఆర్ నాయర్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నట్లు షార్ప్‌సంస్థ డైరెక్టర్ కె.నర్సింహాచారి శుక్రవారం విలేకరులకు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం చేపట్టే వివిధ కార్యక్రమాలను నల్గొండ, కరీంనగర్ జిల్లాల్లో తమ షార్ప్‌సంస్థ సమర్థవంతంగా అమలు చేసినందుకు అవార్డును, ప్రశంసాపత్రాన్ని అందజేశారని వివరించారు. కరీనంగర్ జిల్లా కాటారం మండలం దేవరాంపల్లి, ధన్‌వాడ, బయ్యారం లలో ఇండో జర్మన్, నాబార్డ్ వాటర్ షెడ్ అభివృద్ధి కార్యక్రమాన్ని గత నాలుగేళ్లుగా అమలుచేస్తూ ఉత్తమ ఫలితాలు సాధించినట్లు, జిల్లాలోని గుండాల, తుంగతుర్తి, తదితర మండలాల్లో చేపట్టిన పనులపై నాబార్డ్ సంతృప్తిని వ్యక్తం చేసిందన్నారు. అలాగే దేవరాంపల్లి, బయ్యారం వాటర్‌షెడ్ గ్రామ కమిటీలకు ప్రోత్సాహక బహుమతులను అందజేశారని వివరించారు. కార్యక్రమంలో షార్ప్ సంస్థ ప్రతినిధులు పి.నర్సింహాచారి, అర్ధప్రతాప్‌రెడ్డి, నర్సింహ, యాదగిరి, అశోక్, వెంకటస్వామి, రాజేష్, వాటర్‌షెడ్ గ్రామ కమిటీ చైర్మన్లు బి.రాజయ్య, లింగయ్య, మాజీ సర్పంచి నవీన్‌రావు, సూపర్‌వైజర్లు శంకర్, సురేష్, రాజబాపు తదితరులు పాల్గొన్నట్లు తెలిపారు.



అవార్డు అందుకుంటున్న నర్సింహాచారి, సిబ్బంది

ఈనాడు



**SHARP Executive Director K. Narasimha chary garu Award received from Andra predesh Governor Rameshwar Tagor to conduct the Health camps**

RED CROSS
INDIAN SOCIETY
A.P. STATE BRANCH

## Certificate of Merit
& SILVER MEDAL

*Smt/Sri* K.N. CHARY,

SHARP ORGANISOR, MOTHKUR, NALGONDA DIST.

*is awarded this Certificate of Merit by the Andhra Pradesh State Branch of Indian Red Cross Society in appreciation of her/his services rendered* ENROLLING MEMBERS DURING THE YEAR 2005-06

Rameshwar Thakur
~~Governor of A.P.~~
& President
Indian Red Cross Society
Andhra Pradesh State Branch

Hyderabad.
Date :




Ph : 08682-245790

# INDIAN RED CROSS SOCIETY

**DIST. BRANCH, NALGONDA.**

Red Cross Bhavan, Near Bus Stand, NALGONDA - 508 001.

KAVETI VIJAYANAND, I.A.S.,
Dist. Collector & President IRCS

Dear Sri . K.N. Chary SHARP Society Executive Director.

*I am extremely happy to know that you Organised a Blood Donation Camp at your place and motivated the Blood Donors to Donate blood to the Red Cross Blood Bank for use by any person who is in need of Blood transfusion.*

*I Express deep Appreciation, Commendation and thank you on behalf of the Indian Red Cross Society Nalgonda Dist. Branch and on my own behalf, for this noble deed, which, I am sure that will be emulated by many other public spirited persons like you and Organise many more such Camps.*

With best Wishes.

Smt./Sri. K.N. Chary Gundala

Yours Sincerely,

(PULIJALA RAM MOHANRAO)
Secretary

(KAVETI VIJAYANAND)
President



**DFID Team visit to the Seetharampuram Watershed village**



**SHARP Executive Director received In the state level Best VWDC award from the Chief secretary of Govt and RBI AGM**



**SHARP Executive Director received in the state level Best VWDC award from the NABARD CGM**



వాటర్‌షెడ్ అభివృద్ధి కార్యక్రమము - ప్రధానమంత్రి ప్యాకేజి

ఉత్తమ వి.డబ్ల్యు.సి. బహుమతి

NABARD

W D F

జాతీయ వ్యవసాయ మరియు గ్రామీణాభివృద్ధి బ్యాంకు

ప్రాంతీయ కార్యాలయము, తెలంగాణ - హైదరాబాద్

ప్రశంసా పత్రము

నాబార్డు ఆవిర్భావ దినోత్సవము సందర్భాన్ని పురస్కరించుకొని వాటర్‌షెడ్ అభివృద్ధి కార్యక్రమము-ప్రధానమంత్రి ప్యాకేజి-డబ్ల్యు.డి.ఎఫ్. వాటర్‌షెడ్ పథకము అమలులో గ్రామ వాటర్‌షెడ్ కమిటి, సీతారాంపురం, నల్గొండ జిల్లాను ఉత్తమ వి.డబ్ల్యు.సి. గా ఎంపిక చేసి బహుమతి మరియు ప్రశంసా పత్రము ప్రధానము చేయడమైనది.

తేది : 11.07.2014
హైదరాబాద్

(పి.కె.పాండా)
డిప్యూటి జనరల్ మేనేజర్




Best VWDC seetharampuram Award Broacher released by Telangana Finance Minister Etala Rajendhar and chief secretary Rajiv Sharma and other officials.




SHARP Executive Director K.Narasimha chari Garu and Anantharam VWDC Members received in the state level Best VWDC award from the Agriculture Minister Sri Niranjan Reddy Garu and NABARD CGM Sri Vijaya kumar Garu

Under productivity enhancement measures, assistance was provided for promotion of mixed cropping, vegetable cultivation, System of Rice Intensification (SRI) cultivation, crop diversification, Non Pesticide Management (NPM) and farm mechanization, etc. Financial assistance under livelihood was provided to maximum number of landless families and marginal farmers in the project area.

Increase in water level by 7-10 feet in different open wells and bore wells are running for the whole year.

**Community participation**



## Soil and Water Conservation Measures





**Livelihoods Enhancement** – Financial assistance of ₹76.36 lakh to 297 beneficiaries for milch animals, petty business, tailoring, etc. Recovery is 98 percent.



Agriculture Productivity Enhancement Measures-Financial assistance of ₹14.07 lakh to 209 beneficiaries for fodder plots, three tiered gorru, power/hand sprayers, NPM, etc. Recovery is 87 percent.

**Farm mechanization**






**Change in cropping pattern** – Area under vegetable and horticulture (27 ha)





NABARD

# Watershed Development
## Programme
## PM'S PACKAGE



**Seetharampuram**
**Model Village Watershed Committee (VWC)**

**Seetharampuram Watershed**
**Nalgonda District**
**Telangana RO - FSDD**

| | | |
|---|---|---|
| Title | : | Seetharampuram - Model Village Watershed Committee (VWC) |
| Written & Published by | : | Farm Sector Development Department NABARD Regional Office, Telangana, Hyderabad. |
| Date of Publishing | : | December 2015 |
| Design & Printing | : | Inter Publicity Private Limited |
| Place of Printing | : | Hyderabad |
| Number of Copies | : | 500 |
| Contact | : | # 1-1-161, R.T.C. Cross Road, Musheerabad, Regional Office, Telangana, Hyderabad - 500 020 India. Tel : +91 40 27586405 Email : hyderabad@nabard.org Website : www.nabard.org. |

@ 2015 National Bank for Agriculture and Rural Development Unless otherwise stated in this document, no part of this document may be reproduced or transmitted in any form by any means without the written authorization from NABARD.

## Profile

Seetharampuram watershed was sanctioned in May 2011 as a part of Prime Minister's (PM's) Package-Watershed Development Programme covering an area of 955.41 ha benefitting 580 families in three villages viz., Seetharampuram, Velmajala and Bramhanapally of Gundala Mandal in Nalgonda district. A total amount of ₹104.622 lakh was sanctioned of which an amount of ₹95.96 lakh was released. An area of 681.72 hac. of land was treated by utilizing 100% released fund. The project has been completed in May 2015. The project was facilitated by Society for Health, Agriculture and Rural People (SHARP)-NGO acted as Project Facilitating Agency (PFA) with Dhan Foundation as the Resource Support Organization (RSO). The project involved drought proofing through soil and water conservation works with emphasis on construction of MPTs, Farm Ponds for supplementary irrigation, livelihood and productivity enhancement support, grounding of different schemes in convergence with line departments, linkage with bank (SBH) and these measures brought prosperity to the villages and the farmers are continuing to reap the benefits.

# పేదల బతుకుల్లో నాబార్డ్ వెలుగులు

ఆశా కిరణం


లేడీస్ కార్నర్ నడుపుతున్న శారద

మోత్కూరు, న్యూస్‌టుడే:వారంతా నిరుపేదలే. ఉన్న భూమిలో వ్యవసాయం చేసుకునే వారు కొందరైతే, కూలీపనులకు వెళ్లేవారు మరికొందరు. వీరి జీవితాల్లో వెలుగులు నింపేందుకు నాబార్డు ముందుకొచ్చింది. స్వయం ఉపాధితో సుస్థిర ఆదాయాన్ని కల్పించాలని సంకల్పించింది. ఆర్థిక తోడ్పాటునిచ్చి జీవనోపాధి మార్గాలను చూపింది. నాబార్డ్ ఇచ్చిన రుణాలను చెల్లించి, మళ్లీ తీసుకోవడం ద్వారా ఉపాధి అవకాశాలను మెరుగుపర్చుకుంటున్నారు.

## చేయూత లభించిందిలా..

నాబార్డు ఆధ్వర్యంలో జిల్లాలో 24 వాటర్ షెడ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. వాటర్ షెడ్ పరిధిలోని గ్రామాల్లో 9,726 మంది సభ్యులకు రూ.4.87 కోట్ల సాయాన్ని జీవనోపాధులను మెరుగుపర్చేందుకు అందించారు. 572 పాడి పశువుల యూనిట్లకు రూ.1,03,80,000 సాయాన్ని అందించారు. 280 గొర్రెల యూనిట్లకు రూ.43,83,000 ఆర్థిక తోడ్పాటునిచ్చారు. కిరాణ దుకాణాలు, లేడీస్ కార్నర్స్, టీస్టాల్స్ చికెన్ సెంటర్లు, వెల్డింగ్ షాపులు, బార్బర్ షాపుల ఏర్పాటు వంటి చిన్నచిన్న వ్యాపారాలు చేసుకునేందుకు రూ.3,40,17,400 విలువైన ఆర్థిక తోడ్పాటును అందించారు.

## వాటర్‌షెడ్ కమిటీల ద్వారా...

వాటర్ షెడ్ కమిటీ ఇంటింటి సర్వే చేసి వితంతువులను, వికలాంగులను భూమిలేని నిరుపేదలను, ఎకరంలోపు, రెండెకరాలలోపు భూమి ఉన్న చిన్నసన్నకారు రైతుల్ని ఎంపిక చేస్తుంది. సర్వే సమయంలోనే లబ్ధిదారుని అనుభవం, ఆసక్తి ఉన్న జీవనోపాధిని గుర్తిస్తారు. లబ్ధిదారునిగా సాయం అందించేందుకు ఎంపిక చేసిన వారు సుమారు 20 శాతం కంట్రిబ్యూషన్ మొత్తాన్ని చెల్లించాలి. తీసుకున్న సాయాన్ని ఏడాది, ఏడాదిన్న పరిధిలో తన ఇష్టంమేరకు చెల్లించేందుకు అంగీకరించి, రూ.1 వడ్డీతో కిస్తులు చెల్లించాలి. సాయం పొందిన లబ్ధిదారుడు చెల్లించే కిస్తుల డబ్బును వాటర్ షెడ్ కమిటీ తిరిగి కొత్త లబ్ధిదారులను ఎంపిక చేసిగానీ, వారు లేకపోతే సక్రమంగా చెల్లించిన పాత లబ్ధిదారునికీ తిరిగి సాయంగా అందజేస్తుంది. నాబార్డ్ వాటర్ షెడ్ గ్రామకమిటీకి ఇచ్చిన గ్రాంట్‌ను తిరిగి తీసుకోదు. ఆ డబ్బును గ్రామ కమిటీ ఎంత కాలమైన పేదల జీవనోపాధుల కోసం పరస్పరంగా సాయం అందిస్తూ, అభివృద్ధి దిశకు పయనించేందుకే వినియోగించుకోవాల్సి ఉంటుంది.

## నాబార్డ్ సహకారంతో: శారద, సీతారాంపురం

నాబార్డ్ చేయూతతో లేడీస్ కార్నర్ ఏర్పాటు చేసుకున్నాను. తద్వారా ఆదాయాన్ని గడిస్తూ, తీసుకున్న రుణాన్ని తిరిగి చెల్లించాను. ఈపథకం నాకు ఆదాయ మార్గాన్ని చూపింది.



## పేదల జీవితాల్లో వెలుగు నింపాలని

### వీరాశంకర్, నాబార్డ్ ఏజీఎం

గ్రామీణ పేదలకు జీవనోపాధి కల్పించి, వారి జీవితాల్లో వెలుగులు నింపాలన్నదే నాబార్డ్ లక్ష్యం. ఈ కార్యక్రమంలో వాటర్ షెడ్ కమిటీలు నిరంతర కృషితో పేదలకిచ్చిన సాయాన్ని వృద్ధి చేసుకునేలా, తిరిగి చెల్లించేలా చూస్తున్నాయి.


సీతారాంపురంలో విస్తరాకుల తయారీలో యాదగిరి

## వాటర్‌షెడ్‌తో జీవనోపాధులకు మెరుగు

### కె.ఎన్.చారి, షార్ప్ స్వచ్ఛంద సంస్థ సీఈఓ

వాటర్ షెడ్ ద్వారా నీటి నిల్వలు పెంచడం, సేంద్రీయ వ్యవసాయానికి తోడ్పడటంతో పాటు పేదల జీవనోపాధులు మెరుగుపర్చేందుకు నాబార్డ్ నిధులందిస్తుంది. వీటిని అర్హులైన పేదలకు కమిటీల ద్వారా అందించి, తోడ్పడటం, వాటిని సద్వినియోగం చేసుకునేలా చూడటం మా బాధ్యత. ఆ విధానాన్ని సక్రమంగా నిర్వహిస్తున్నాం కనుకే ఫలితాలొస్తున్నాయి.

రీజనింగ్ అర్థమేటిక్ 'నాగేశ్వర్ సార్' చే
ఎక్సైజ్ PC
క్రొత్త బ్యాచ్: 29-11-12, AT.10AM
శ్రీవేద శివాజీనగర్, నల్గొండ 93466 18120

## ఇదిగో నిదర్శనం...

### సీతారాంపురం ముందడుగు ఇలా..

షార్ప్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాటర్ షెడ్ గ్రామ కమిటి ద్వారా జీవనోపాధుల మెరుగుకు 33 యూనిట్లకు రూ.5.21 లక్షల సాయాన్ని 2011 ఆగస్టులో నాబార్డ్ గ్రాంట్‌గా అందజేసింది.

- తొలిసారి సాయం పొందిన లబ్ధిదారులు స్వల్ప వడ్డీతో చెల్లించిన రూ.8.40 లక్షలతో తిరిగి 43 యూనిట్లకు మళ్లీ గ్రామ కమిటీ రుణసాయాన్ని అందించింది.
- ప్రస్తుతం సీతారాంపురంలో 76 యూనిట్లకు రూ.13.61 లక్షల సాయాన్ని అందించారు. ఇలా ఈ గ్రామంలో 100 శాతం రికవరీతో సీతారాంపురం జిల్లాలోనే ముందుందని నిర్వాహకులు తెలిపారు.

### ద్వితీయ స్థానంలో తేర్యాల...

- గుండాల మండల తేర్యాల గ్రామ వాటర్ షెడ్ కమిటీకి 2011 ఏప్రిల్‌లో నాబార్డ్ రూ.5.35 లక్షల గ్రాంట్‌ను 36 యూనిట్ల కోసం అందజేసింది. సాయం పొందిన లబ్ధిదారులు స్వల్ప వడ్డీతో తిరిగి రూ.6.95 లక్షలుగా చెల్లించడంతో రెండోసారి 42 యూనిట్లకు సాయం అందించారు.
- ప్రస్తుతం తేర్యాలలో 78 యూనిట్లకు రూ.12.30 లక్షల సాయాన్ని అందజేయగా ఈగ్రామస్తులు తిరిగి చెల్లించడంలో 96శాతంతో జిల్లాలోనే ద్వితీయ స్థానంలో నిలిచారు.

### అనంతారంలో...

గుండాల మండలం అనంతారం గ్రామంలో రూ.6.36 లక్షలతో 37 యూనిట్లకు సాయం అందించారు. వారు చెల్లించిన రూ.3.40 లక్షలతో రెండోసారి 17 యూనిట్లకు సాయం అందించారు. ప్రస్తుతం 54 యూనిట్లకు రూ.9.76 లక్షల రుణసదుపాయం కల్పించారు.

# పేదల జీవితాల్లో వెలుగు రేఖలు

## గ్రామీణ జీవనోపాధుల పథకం

ఆదర్శం

భూగర్భజలాలు పెంచే 'వాటర్‌షెడ్' పథకంలో తెచ్చిన మార్పులు గ్రామీణ పేదల్లో వెలుగు నింపుతోంది. 'ఆంధ్రప్రదేశ్ గ్రామీణ జీవనోపాధుల పథకం'(ఎ.పి.ఆర్.ఎల్.పి) ఆశించిన ఫలితాలను ఇస్తోంది. గుండాల మండలంలో ఈ పథకాన్ని 2002 ప్రారంభించారు. స్థానిక పార్స్ స్వచ్ఛంద సంస్థ ద్వారా మండలంలోని సీతారాంపురం, మరిపడిగ, మాసాన్‌పల్లి, గంగాపురం గ్రామాల్లో తొలిసారిగా ఈ పథకాన్ని అమలు చేస్తున్నారు. ఓవైపు భూగర్భజలాలు పెంచేందుకు పనులు చేపడుతూనే, మరోవైపు పేదలకు రుణ సదుపాయం కల్పించి తద్వారా వారు లబ్ధిపొందేలా ఈ పథకాన్ని తీర్చిదిద్దారు. - న్యూస్‌టుడే, మోత్కూరు

### పథకం అమలైంది ఇలా...

- ఈ పథకం అమలు చేస్తున్న నాలుగు గ్రామాల్లో నీటి నిల్వలు పెంచేందుకు 09 కుంటలు, 242 ఇంకుడు గుంతలు నిర్మించారు. 46 పాత బావుల్లో నీటి రిఛార్జ్ అవకాశం కల్పించారు. 125 ఎకరాల్లో హార్టీకల్చర్ పనులు చేపట్టారు. ఇందుకోసం రూ. 58,74,750 నిధులు కేటాయించారు. దీంతో ప్రత్యక్షంగా 498 మంది, పరోక్షంగా 525 మంది రైతులు ప్రయోజనం పొందారు.
- వ్యవసాయ ఉత్పత్తి, ఉత్పాదకత కోసం రూ. 24 లక్షలు కేటాయించారు. ఈ పనుల ద్వారా 460 మంది లబ్ధిపొందారు.
- జీవనోపాదుల పథకం ద్వారా రూ. 18.40 లక్షలు ఖర్చుచేశారు. 82 మహిళా సంఘాలతో చేపట్టిన పనుల ద్వారా 485 మంది లబ్ధిపొందుతున్నారు.
- ప్రజల, రైతుల అవసరాల మేరకు గ్రామ కమిటీల తీర్మానాల ద్వారా పనులు, లబ్ధిదారులను నిర్ణయించి, తద్వారా పనులు చేపడతారు.
- పనుల తీరును, పథకం అమలు తీరును ప్రభుత్వ అధికారులు పథకం నిర్వహిస్తున్న సంస్థ, గ్రామ కమిటీలు పర్యవేక్షిస్తాయి.

### పిండి రుబ్బుతూ... కిరాణం అమ్ముతూ...



ఆర్థికంగా లేక కిరణం సరిగా నడవకపోయేది. జీవనోపాదుల పథకం కింద రూ. 8 వేలు సాయం అందించారు. కిరాణం పెంచుకున్నాను. పిండి రుబ్బేమిషన్ తెచ్చుకున్నాను. దీంతో ఆదాయం కొంత మెరుగు పడింది. 'వేన్నీళ్లకు చన్నీళ్లతోడుగా' అన్నట్లు సాగిపోతోంది.

– బజ్జూరు భారతమ్మ(గంగాపురం)

### ఆ సాయం ఎంతో తోడైంది: మల్లెపాక సిద్ధమ్మ(సీతారాంపురం)



కిరాణం దుకాణం కోసం రూ. 12వేల రుణం ఇచ్చారు. కిరాణం దుకాణం నిర్వహించడం ద్వారా నెలకు రూ. వెయ్యికి పైగా ఆదాయం గడిస్తున్నాం. ఆ సాయం మాకు, మా కుటుంబానికి ఎంతో తోడుగా ఉంది. దీంతో ఈ వయసులో కుటుంబాన్ని నడిపించుకుంటున్నాం.

### పిండి మరతో బతుకు వెళ్లదీస్తూ...



'పేదరికానికి తోడు చిన్న వయసులోనే భర్తను కోల్పోయాను. చదువుంది కాబట్టి గ్రామ బుక్ కీపర్‌గా ఉద్యోగం ఇచ్చారు. రికార్డులన్నీ నేనే రాస్తాను. తద్వారా రూ. 500 వేతనమిస్తారు. రూ. 10 వేల రుణం ఇచ్చారు. దీంతో పిండి గిర్ని నడిపిస్తున్నాను.

- పి.ఇందిర గ్రామ బుక్ కీపర్ (మరిపడిగ)

### పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు...



గ్రామీణ జీవనోపాదుల పథకం ద్వారా పేదల జీవితాల్లో వెలుగు నింపేందుకు కృషిచేస్తున్నాం. ఈ పథకం నిర్వహిస్తున్న 4 గ్రామాల్లో 1750 కుటుంబాలను, 1066 మంది మహిళలను భాగస్వాములుగా చేశాం. మొత్తం 1968 మంది ఈ పథకంతో ప్రత్యక్షంగా, పరోక్షంగా లబ్ధిపొందుతున్నారు.

- కె.ఎస్.చారి(పార్స్ సంస్థ నిర్వాహకులు)

### పాడిగేదెలతో ఫలితం

పాడిగేదల పెంపకానికి రూ. 12 వేల రుణం ఇచ్చారు. రెండు గేదెలు కొనుక్కొని సాకుతున్నాను. ఐదు నుంచి ఏడు లీటర్ల పాలిస్తున్నాయి. దీంతో వచ్చే ఆదాయంతో మా కుటుంబం గడిచిపోతుంది.

– ఖూసె యాదమ్మ(మాసాన్‌పల్లి)



'షార్ప్' సంస్థ నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలు

తేది: 20-05-2012



రైతులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం



తుంగతుర్తి పెద్దచెరువును పరిశీలిస్తున్న అప్పటి కలెక్టర్ రిజ్వీ



తేర్యాలలో విదేశీయుల పర్యటన

# రైతు నేస్తం 'షార్ప్'

## అన్నదాతల్ని చైతన్యపరుస్తున్న స్వచ్ఛంద సంస్థ

మోత్కూరు, న్యూస్ టుడే: గ్రామీణ రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అనుసరించి, తక్కువ పెట్టుబడులతో ఎక్కువ దిగుబడులు రాబట్టేందుకు, నీటి నిల్వలు పెంచుకునేందుకు, ఉన్న వనరులను అభివృద్ధి చేసుకునేందుకు కృషి చేస్తుంది మోత్కూరులోని షార్ప్ స్వచ్ఛందసంస్థ ప్రభుత్వ పథకాలను అమలు చేస్తూ, గ్రామీణ నిరుపేదల జీవనోపాదుల అభివృద్ధికి చేయూతనిస్తూ, వారి జీవితాల్లో వెలుగునింపుతోంది. జిల్లాలోని 9 మండలాల్లో 43 గ్రామాల్లో షార్ప్ స్వచ్ఛంద సంస్థ రైతులకు చేదోడుగా ఉంటూ వారి ఉన్నతికి తోడ్పాటునందిస్తోంది.

### రైతుక్లబ్‌లను ఏర్పాటు చేసి...

➡ గుండాల మండలం తేర్యాల, అనంతారం, సీతారాంపురం, బ్రాహ్మణపల్లి, వెల్మజాల గ్రామాల్లో 8 రైతుక్లబ్‌లను ఏర్పాటు చేసింది.

➡ నాబార్డ్ తోడ్పాటుతో రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులపై శిక్షణ కార్యక్రమాలు, క్షేత్ర ప్రదర్శనలు ఏర్పాటు చేస్తోంది.

➡ మోత్కూరు మండలం పాటిమట్ల, ధర్మాపురం, కొండగడప, ఆరెగూడెం, గుండాల మండలం తేర్యాల, సీతారాంపురం, రామారం, అనంతారం గ్రామాల్లో ఈరబీ సీజన్‌లో 30 ఎకరాల్లో శ్రీవరి సాగును రైతులతో చేయించి, అధికదిగుబడులను రాబట్టి చూపించింది.

### చెరువుల అభివృద్ధి కోసం...

ఆంధ్రప్రదేశ్ చెరువుల భాగస్వామ్య, యాజమాన్య పథకం (ఏపీసీబీటీఎంపీ) కింద తుంగతుర్తి, జాజిరెడ్డిగూడెం, నూతనకల్, ఆత్మకూర్ (ఎస్), మోతె, చివ్వెంల, పెద్దవూర మండలాల్లోని 33 గ్రామాల్లో 34 చెరువుల అభివృద్ధి కోసం రైతులను చైతన్యం చేస్తూ, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోంది. నీటి నిల్వలు పెంచుకునేందుకు, చెరువులను అభివృద్ధి చేసుకునేందుకు రైతుల్ని చైతన్య చేస్తుంది.

### వాననీటిని ఒడిసి పట్టేందుకు...

గుండాల మండలం తేర్యాల, అనంతారం, వెల్మజాల, సీతారాంపురం, బ్రాహ్మణపల్లి గ్రామాల్లో వాటర్‌షెడ్ అభివృద్ధిలో భాగంగా నీటి నిల్వలు చేసేందుకు ఊటకుంటలు, వకదకట్టలు, పారంపాండ్స్, భూమికోతను అరికట్టేందుకు వర్రెలలో రాతి కట్టడాలు నిర్మించి, ఇతర వనరులను కల్పించింది. పచ్చదనం పెంచేందకు, నీటిఆధారిత పండ్లతోటలు, వర్షాధారపండ్లతోటలు, కట్టలపై మొక్కల పెంపకం చేపట్టింది. వ్యవసాయ ఉత్పత్తి, ఉత్పాదకత పెంపుదలకోసం ఎరువు గుంతలు, గడ్డి పెంపకం, కూరగాయల సాగు, వర్మీకంపోస్టు తయారీ, అజోలా పెంపకం, పచ్చిరొట్టె ఎరువుల తయారీతోపాటు సేంద్రీయ వ్యవసాయాన్ని అభివృద్ధి చేసింది.

### జీవనోపాధులకు చేయూత...

వాటర్ షెడ్ గ్రామాలలో నాబార్డ్ సాయంతో పాడిపశువులు, మేకల పెంపకం, కిరాణం, ఇస్త్రీ, మంగళి, సైకిల్, చెప్పులదుకాణాలు, వడ్రంగి పనిముట్లు, కరెంట్ మోటారు వైండింగ్, వెల్డింగ్, బుట్టల, కుండల తయారీ, బట్టలదుకాణం, చేపలు పట్టేందుకు వలల తయారీ, చేపల పెంపకం తదితరాల ఏర్పాటు కోసం ఆర్థిక సాయం అందించి వారికి ఉపాధి అవకాశాలను పెంపొందించేందుకు కృషి చేస్తోంది.

### మెగా వాటర్‌షెడ్ ద్వారా...

తుంగతుర్తి మండలంలోని గుమ్మడవెల్లి, వెంపటి, రెడ్డిగూడెం, రాంచంద్రాపురం, కుక్కడం, కుంట్లపల్లి, మానాపురం గ్రామాల్లో మెగా వాటర్‌షెడ్ ద్వారా రైతులకు అవగాహన, కళాజాత, ఇంటింటి సర్వే రైతుభూములపై సర్వే తదితర కార్యక్రమాలను చేపట్టింది.

### అధికారుల ప్రశంసలు...

వాటర్‌షెడ్‌కార్యక్రమాలు చేపట్టి ఫలితాలు రాబట్టడంలో షార్ప్‌సంస్థ చేస్తున్న కృషిని చూసిన నాబార్డ్ డీజీఎం విజయ్, ఏజీఎం సీతాశంకర్, జిల్లా కలెక్టర్లు ప్రశంసించారు. విదేశీ బృందం షార్ప్‌సంస్థ చేస్తున్న కార్యక్రమాలను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేసింది. షార్ప్ సంస్థ చేపట్టేరైతు సేవలు, ఇతర సేవా కార్యక్రమంలను చూసిన గత గవర్నర్ షార్ప్ సంస్థ నిర్వహకుడు కె.ఎన్.చారికి గోల్డ్ మెడల్ అందజేశారు.

#### పాడిద్వారా ఆదాయం...:



**రమాదేవి, సీతారాంపురం**

షార్ప్ సంస్థ ద్వారా నాబార్డు రూ.20 వేల రుణం ఇచ్చింది. మరో రూ. 6వేలు కలిపి పాడి గేదెను కొనుక్కున్నాను. పాడిద్వారా ఆదాయంగడిస్తున్నాను మాజీవనోపాధి పెరిగింది.

#### కిరాణంతో రాబడి...:



**ఉమ, సీతారాంపురం**

కిరాణదుకాణం ఏర్పాటు చేసుకున్నాను. షార్ప్ సంస్థ ద్వారా నాబార్డ్ రూ.15 వేల రుణం ఇచ్చింది. కొంత డబ్బు కలిపి దుకాణం నిర్వహిస్తున్నాను. తద్వారా మాకుటుంబరాబడి పెరిగింది.

#### శ్రీవరితో అధికదిగుబడి...: అండాలు, సీతారాంపురం



షార్ప్ సంస్థ ఇచ్చిన సలహాలు, సూచనలతో శ్రీవరి సాగు చేశాను. అధిక దిగుబడి వచ్చింది. శ్రీవరిని సాగు చేయాల్సిన అవసరం రైతులకు ఎంతయినా ఉంది. నీరు, విత్తనాలు తక్కువ, దిగుబడి ఎక్కువ ఇది రైతులు గమనించాలి.

"గ్రామీణ ప్రజల ఆరోగ్య, వ్యవసాయిక సంస్థ" (SHARP)

గ్రా & మం - మోత్కూర్ జి - నల్లగొండ

# స్టడీ మెటీరియల్ పంపిణీ

గుండాల, న్యూస్‌లైన్

మండలంలోని అనంతారం, సీతారాంపురం గ్రామంలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని షార్ఫ్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు సోమవారం స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. అనంతారంలో 30 మంది విద్యార్థులకు, సీతారాంపురంలో 43 మందికి స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా షార్ఫ్ స్వచ్ఛంద సేవా సంస్థ సీఈఓ కె.నరసింహాచారి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులన్నారు. కష్టపడి చదివి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని విద్యార్థులను కోరారు. అనంతరం గ్రామంలోని రైతులు మల్చింగ్ పద్ధతిలో సాగు చేస్తున్న కూరగాయల పంటలను పరిశీలించి రైతులకు తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు జె.శోభారాణి, బి.శ్రీశైలం, పి.సత్యనారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అమ్రమవల్లి ప్రవీణ్‌కుమార్, షార్ఫ్ సంస్థ ప్రతినిధులు కె.వెంకటేశ్వర్లు, ఎ.ప్రతాప రెడ్డి, బి.సిద్ధులు, పి.యాదగిరి, ఎ.నరేష్, జె.శ్రీనివాస్, గ్రామస్తులు గాలయ్య, యాదగిరి, మోహన్, బి.నర్సమ్మ, ఎం.ఆండాలు, రామనర్సయ్య, లోకనాథ్‌రెడ్డి, జోగిరెడ్డి, పుల్లయ్య, అరుణ, జయమ్మ, సోమనర్సయ్య, లక్ష్మినర్సయ్య, బి.యాదగిరి, వెంకటయ్య, కొమరయ్య, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.



**స్టడీమెటీరియల్ పంపిణీ చేస్తున్న ప్రతినిధులు**

NACO APSACS

GOVERNMENT OF ANDHRA PRADESH

## Andhra Pradesh State AIDS Control Society
## &
## State Blood Transfusion Council (SBTC)

RAKTHA BANDHU
(National Valuntary Blood Donation Campaign)

# Participation Certificate

This is to certify that Sri / ~~Smt~~ MR. K. Narasimha Chary (SHARP NGO) S/O. MR. K. Anjaiah. Donated blood voluntarily his blood Group is "A" Positive his / her noble gesture is highly appreciated.

Date : 23/2/13

Place : NIMS, HYD.

Dept. of Transfusion Medicine
Nizam's Institute of Medical Sciences
Panjagutta, Hyderabad – 500 082.

DONATE BLOOD REGULARLY. SAVE LIVES.

Sri C. Partha Sarathi, IAS
Project Director
APSACS




**SHARP Executive Director K.N.Chari garu and VWDC President received In the state level Best VWDC award (water conservation category) from the Agriculture minister Sri.Niranjan Reddy garu to participate the NABARD Telangana CGM Sri VijayKumar garu , Andra pradesh NABARD CGM Sri Selvaraj garu ,RBI Regional Director Subratha das and others.**



# మహిళా కమిటికి అవార్డు

**గుండాల , జూలై 13 (ప్రభన్యూస్) :** షార్ప్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహింస్తున్న నీటి సంరక్షణ కార్యక్రమాల విభాగం మండలంలోని అనంతారం గ్రామానికి చెందిన మహిళా కమిటీకి అవార్డును నాబార్డు 38వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం అందజేశారు. సంస్థ నిర్వాహకులు కె నర్సింహ్మాచారి, అధ్యక్షురాలు కెక్కర్ల పద్మ పాల్గొన్నారు. మంత్రి నిరంజన్‌రెడ్డి ఈ అవార్డును అందజేసి అభినందించారు.



**అవార్డు అందుకుంటున్న పద్మ**

ఆంధ్రప్రభ Sun, 14 July 2019
https://epaper.prabhanews.com/c/41381417

# ఉత్తమ వాటర్‌షెడ్ కమిటీకి అవార్డు

**గుండాల, జూలై 12:** నాబార్డ్ 38వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా షార్ప్ సంస్థ సహకారంతో నిర్వహిస్తున్న గుండాల మండలం అనంతారం వాటర్ షెడ్ కమిటీని ఉమ్మడి నల్లగొండ జిల్లాలో నీటి సంరక్షణ కార్యక్రమాల కేటగిరిలో భాగంగా ఉత్తమ మహిళా కమిటీగా ఎంపిక కాగా శుక్రవారం హైదరాబాద్‌లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి చేతులమీదుగా షార్ప్ సంస్థ సీఈవో కె.నరసింహాచారి, వాటర్‌షెడ్ అధ్యక్షురాలు కెక్కెర్ల పద్మ అవార్డును అందుకున్నారు. కార్యక్రమంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ నాబార్డు సీజీఎంలు విజయ్‌కుమార్, సెల్వరాజు, నాబార్డ్ మాజీ చైర్మన్ పి.కోటయ్య, ఆర్‌బిఐ రిజనల్ డైరక్టర్ శుభ్రతదాస్, తెలంగాణ ఎస్‌బిఐ జీఎం యుఎస్.మియ్యా ఆంధ్రబ్యాంకు ఎండీ ఫకీరుస్వామి, నల్లగొండ ఏజీఎం సత్యానారాయణ పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Sat, 13 July 2019
https://epaper.andhrajyothy.com/c/41390463

# వాటర్‌షెడ్ కమిటీకి రాష్ట్ర స్థాయి ఉత్తమ అవార్డు



**మోత్కూరు :** షార్ప్ సంస్థ సహకారంతో గుండాల మండలం అనంతారం వాటర్‌షెడ్ కమిటీని ఉమ్మడి నల్గొండ జిల్లాలో నీటి సంరక్షణ కార్యక్రమంలో భాగంగా ఉత్తమ కమిటీగా ఎంపికచేసి అవార్డును అందజేశారు. శుక్రవారం నాబార్డు ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లో వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి. నాబార్డు సీజీఎం విజయ్‌కుమార్ చేతుల మీదుగా షార్ప్ సంస్థ సీఈఓ కె.నర్సింహాచారి, వాటర్‌షెడ్ కమిటీ అధ్యక్షురాలు కెక్కెర్ల పద్మ ఈ అవార్డును అందుకున్నారు.

సాక్షి SAKSHI TELUGU DAILY
Sun, 14 July 2019
https://epaper.sakshi.com/c/4139035

GOVERNOR
ANDHRA PRADESH

INDIAN RED CROSS SOCIETY
A.P. STATE BRANCH

RAJ BHAVAN
HYDERABAD

Date : 19-7-2005

Sri. K.N.Chari

I am happy to learn that you have donated your blood for use by any person who is in need of blood transfusion.

I compliment you and thank you on behalf of the Indian Red Cross Society, Andhra Pradesh State Branch and on my own behalf, for this noble deed, which, I am sure will be emulated by many other public spirited persons like you.

K. Rajyalakshmi
State Secretary
Indian Red Cross Society
A.P. State Branch

GOVERNOR & PRESIDENT
Indian Red Cross Society
A.P. State Branch

To :

Sri. K.N.Chari,
s/o. Anjaiah,
Gundala,
Dist. Nalgonda




తెలంగాణ ప్రభుత్వము
గ్రామ పంచాయతి కార్యాలయము



# మాస్కులు,శానిటైజర్‌ల పంపిణీ

**నవతెలంగాణ-కాటారం**

మండలంలోని ధన్వాడ గ్రామంలో షార్ప్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సోమవారం నాబార్డు ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గ్రామస్తులకు శానిటైజర్‌లు మాస్కులు పంపిణీ చేశారు.

షార్ప్ సంస్థ ప్రతినిధులు కరోణా నియంత్రణపై స్థానిక ప్రజలకు అవగాహన కల్పించి, మొక్కలు నాటారు. కార్యక్రమంలో వీడబ్ల్యూడీసీ అధ్యక్షురాలు చల్లా రాజేశ్వరి, సర్పంచ్ చల్ల రాజవ్వ వెంకట్ రెడ్డి, సుస్థిర ఎఫ్ పీ సి చైర్మన్ నవీన్ కుమార్,షార్ప్ సంస్థ ప్రతినిధులు అగ్రికల్చర్ కోఆర్డినేటర్ అశోక్, బి ప్రతాప్,కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## 'షార్ప్' ఆధ్వర్యంలో మాస్కులు, శానిటైజర్ల పంపిణీ

**గుండాల** : మండలంలోని అనంతారం గ్రామంలో నాబార్డు 32వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని షార్ప్ సంస్థ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు సోమవారం మాస్కులు, శానిటైజర్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హరితహారంలో భాగంగా మొక్కలు నాటారు. అనంతరం క్లైమేట్ ప్రూఫింగ్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో ఆగ్రామ సర్పంచ్ తుమ్మ డెన్నిస్‌రెడ్డి, ఉపసర్పంచ్ కె. సోమనర్సయ్య, షార్ప్ సంస్థ డైరెక్టర్ కె.నర్సింహాచారి, వెంకన్న పాల్గొన్నారు.



మొక్క నాటుతున్న సంస్థ సభ్యులు, గ్రామస్తులు



## మాస్కులు, శానిటైజర్ల పంపిణీ



మాస్కులు పంపిణీ చేస్తున్న సర్పంచ్, సంస్థ సభ్యులు

**కాటారం:** నాబార్డ 39వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని షార్ప్ స్వచ్ఛంధ సంస్థ, విలేజ్ వాటర్ డెవలప్‌మెంట్ కమిటీ (వీడబ్ల్యూడీసీ) ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని ధన్వాడలో మాస్కులు, శానిటైజర్లు పంపిణీ చేశారు. షార్ప్ సంస్థ ప్రతినిధులు కరోనా వ్యాప్తి, నియంత్రణ, జాగ్రత్తలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. అనంతరం హరితహారంలో భాగంగా గ్రామంలో మొక్కలు నాటారు.సర్పంచ్ చల్ల రాజవ్వ, షార్ప్ సంస్థ ప్రతినిధులు జి.అశోక్, బి.ప్రతాప్, సుస్థిర ఎఫ్‌పీసీ చైర్మన్ నవీన్‌కుమార్, వీడబ్ల్యూడీసీ అధ్యక్షురాలు చల్ల రాజేశ్వరి, ముఖ్య సలహాదారులు శంకరయ్య, కమిటీ సభ్యులు, డైరెక్టర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

pallelē pāṭhālu

పల్లెలే పాఠాలు




# పాలకంకి నవ్వింది!

**రైతు లేనిదే నాగరికత లేదు. రైతు లేని బతుకు చేదు. కానీ ఆ రైతు సంగతి! సేద్యాన్ని బతికించుకునేందుకు సైనికుడిలా పోరాడాల్సిన పరిస్థితి. ఇప్పుడు తనకి కావల్సింది నినాదాలు కాదు. ఆ పోరులో అండ, తన ఆశకు భరోసా. అలా ఓ స్వచ్ఛంద సంస్థ సాయంతో జీవితాలను పండించుకుంటున్న కన్నాల గ్రామ కర్షకుల విజయమిది.**



తెలంగాణలోని పెద్దపల్లికి 12 కి.మీ. దూరంలో ఉంది కన్నాల గ్రామం. నాలుగువేల లోపు జనాభా... అందులో ఎక్కువశాతం ఎకరా, అరెకరా రైతులే. అవి కూడా గుట్టల వాలులోనో, గుట్టల కిందో ఉండేవి. వ్యవసాయం సాగాలంటే చేతిలో పెట్టుబడి ఉండాలి, చేనులో వర్షం కురవాలి. పరిస్థితులు అనుకూలించక, చాలామంది సాగుకు స్వస్తి చెప్పారు. కట్టెలు కొట్టుకునో, కూలి పనులు చేసుకునో పొట్ట పోసుకోసాగారు. అది కూడా కుదరని వాళ్లు వలసబాట పట్టారు. దాంతో పచ్చటి పంటపొలాలు బీళ్లుగా మారాయి. మనుషుల సంగతి సరే... 'పశువులను తోలుకు పోయినా, గడ్డి కూడా దొరికేదికాదు. దాహం వేస్తే, నీళ్లూ ఉండేవి కాదు ... కుంటలన్నీ ఎండిపోయి కనిపించేవి...'' అంటూ వాపోయింది ఓ స్థానిక మహిళ. అలాంటి నేపథ్యంలో, ఏడాది క్రితం ఒక అద్భుతం జరిగింది. షార్ప్ అనే స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ఓ రోజు కన్నాల గ్రామాన్ని సందర్శించారు. ఈ సంస్థకు గతంలో వాటర్ షెడ్ పథకం ద్వారా భూగర్భ జలాలను సంరక్షించిన అనుభవం ఉంది. అదే రీతిలో కన్నాల బీడు భూముల్ని సాగుకు అనువుగా మార్చాలని నిశ్చయించారు. బంజరు భూమి అభివృద్ధి పథకం ద్వారా ఈ ప్రాజెక్టు ఖర్చులో 51 శాతాన్ని భరించేందుకు నాబార్డు ముందుకొచ్చింది. మిగతా 49 శాతాన్ని అందించేందుకు ఎన్టీపీసీ (రామగుండం) సిద్ధపడింది. గ్రామంలో 11 మంది రైతులను ఎంపిక చేసి, ఓ కమిటీని ఏర్పాటు చేశారు. కన్నాల భూములు ఎలాంటివి? వాటిలో తేమను పట్టి ఉంచే శక్తి ఎంత? భూగర్భంలోకి ఎంత నీటిని ఇంకించుకోవచ్చు?... తదితర విషయాలపై గ్రామసభలు నిర్వహించి, నిపుణులతో రైతులకు చెప్పించారు. ఎంత నీరు సాగుకు అందుబాటులో ఉండేదీ అంచనా వేసుకుని, ఆ ఏడాది ఏయే పంటలు ఎంత విస్తీర్ణంలో పండించాలన్నది నిర్ణయించారు. ఊరి మధ్యలోని కాకుల గుట్ట, నాగుల గుట్టల చుట్టూ కందకాలు తీయించి, వాననీటిని ఒడిసిపట్టారు. నీళ్లు అడుగంటిన బావులకు రీఛార్జి చేయించి నీటి మట్టం పెంచారు. బీడు భూముల్లో కందకాలు, చెక్‌డ్యామ్‌లు, చిన్నపాటి చెరువులు, పొలం సరిహద్దుల్లో ఇంకుడు గుంతలు నిర్మించారు. పొలాల్లో చెరువు మట్టి చల్లారు. ఫలితం! నేల సారవంతమైంది, భూగర్భజలాలు పెరిగాయి. 'పారిశ్రామిక సంస్థలు తమ కార్పొరేట్ సామాజిక (సీఎస్ఆర్ ) నిధులను గ్రామాల మౌలిక వసతుల అభివృద్ధికి ఖర్చు చేస్తుంటాయి. కానీ ఎన్‌టీపీసీ మాత్రం బీడు భూములకు కేటాయించి, సుస్థిర సేద్యానికి సాయం అందించింది. ఈ స్ఫూర్తితో మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలనుకుంటున్నాం' అంటున్నారు ఎన్‌టీపీసీ రామగుండం ఏజీఎం రఫికల్ ఇస్లాం.



**బంజరు... బంగారమైంది**

రైతులంతా కండలు కరిగించి, రాళ్లను తొలగించారు. బంజరు నేలంతా నాగళ్ల పోటుకు పచ్చని పొలాలుగా మారిపోయింది. నీటిని పొదుపుగా వాడేందుకు డ్రిప్, స్ప్రింక్లర్లతో వ్యవసాయం సాగించారు. నీటిని అధికంగా తీసుకునే చెరకు, అరటి పంటలను తగ్గించారు. రసాయన ఎరువుల వాడకాన్ని నియంత్రించడంతో భూములు సారవంతం అయ్యాయి. తేమను నిలుపుకునే సామర్థ్యాన్ని పెంచుకున్నాయి. ఉత్పాదకత పెరిగింది. దాదాపు 100 కుటుంబాలవారు పెరటి తోటలు పెంచుతూ, ఆరురకాల కూరగాయలు పండిస్తున్నారు. ఫలితంగా ఆ ఊళ్లో కూరగాయల దుకాణాలు తగ్గిపోయాయి. 'ప్రజల భాగస్వామ్యంతో సహజవనరుల్ని కాపాడుకోవడం వల్ల భూగర్భ జలాలు పెరిగాయి. వేసవిలో పూల తోటలు వేసే ఆలోచన కూడా ఉంది. జలకళ పెరగడంతో... సాగుకే కాదు, పశుపక్ష్యాదులకూ నీరు లభించింది. ఫలితంగా జీవవైవిధ్యం మెరుగుపడుతోంది' అన్నది షార్ప్ సీయీవో కూరెళ్ల నర్సింహాచారి మాట. గ్రామస్తుల కృషితో మొత్తం 112 ఎకరాలకు పైగా బంజరు సాగు భూమిగా మారింది. ఏడాది క్రితం వలస వెళ్లిన కుటుంబాలు వెనక్కి వస్తున్నాయి. 'గతంలో పంటల పండించడం సాధ్యం కాక, ఆటో తోలుకునే వాడిని. నెలకు మూడు వేలు కూడా వచ్చేది కాదు. బీడు భూముల అభివృద్ధి కార్యక్రమం వల్ల మా ఊరు సస్యశ్యామలమైంది. మళ్లీ సాగు మొదలు పెట్టాను. ఏడాదికి రెండు పంటలు పండుతున్నాయి. పెట్టుబడులు పోను ఏడాదికి లక్షా 20 వేల రూపాయల వరకూ రాబడి వస్తోంది. ఆటో కోసం చేసిన అప్పు తీర్చేశాను.' అంటున్నాడు కన్నాల రైతు లక్ష్మయ్య పాల కంకులతో కళకళలాడుతున్న తన వరి పంటను చూపిస్తూ. గ్రామంలో ఎవరిని కదిపినా ఇప్పుడు ఇలాంటి అనుభవాలే వినవస్తున్నాయి. 'ఈ ప్రాజెక్టు పుణ్యమా అని మా ఊరు పేదరికాన్ని గెలిచింది. పాడి పంటలతో పచ్చగా మారిపోయింది' అంటూ మురిసిపోతున్నారు. కన్నాల సర్పంచ్ చంద్రకళ. సాగునీరు తక్కువ అనీ, పంటకు పనికిరాని భూములనీ నిరుత్సాహ పడకుండా స్వయంవృద్ధిని సాధించిన కన్నాల ఆదర్శ గ్రామంగా మారింది.

- శ్యాంమోహన్
94405 95858



epaper.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి Sun, 24 November 2019
https://epaper.andhrajyothy.com/c/53615675